సంపుటి :02 సంచిక :125 పేజీలు :05 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

సోమవారం 07, జూలై 2025


## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



- తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవానికి హాజరు

05

## కాళేశ్వరంపై తుది నివేదిక సిద్ధం



- మొత్తం 115 మంది వాంగ్మూలాలు
- త్వరలో ప్రభుత్వానికి సమర్పణ

05



పర్వతగిరి మండలం ఏనుగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద యూరియా కోసం పడిగాపులు

# యూరియా.. లేదయ్యా!

- రైతులకు సరిపడా ఎరువులను సరఫరా చేయని సర్కార్
- పంపిణీపై చేతులెత్తేసిన వ్యవసాయశాఖ
- క్యూలైన్లలో మళ్లీ చెప్పులు.. ఆధార్‌కార్డులు
- కొన్నిచోట్ల వందల మీటర్ల మేర బారులు తీరుతున్న రైతులు
- అదను దాటుతుండటంతో రంది పడుతున్న రైతాంగం

05

వరంగల్ జిల్లా పర్వతగిరికి చెందిన నర్సయ్య గత మూడు రోజులు నుంచి యూరియా కోసం మూడు గ్రామాల్లో తిరిగినా, ఒక్క బస్తా దొరకలేదని వాపోయాడు. “ఎరువులు లేకుండా పంట నాటితే ఏమౌతుందో మా కుటుంబమే అడుగుతోంది. నా నోట్లో మాటే ఉండడం లేదు” అని నిట్టూరుస్తూ చెప్పాడు. ‘ఎప్పుడైనా రైతుకు అవసరమైనవాటి కోసం ప్రభుత్వం ముందుండాలి. కానీ ఇప్పుడు బస్తా అడిగితే బెదిరింపు వస్తోంది” అని హనుమకొండ జిల్లాకు చెందిన రైతు ఉప్పలయ్య వాపోయాడు. వానకాలం సాగు ప్రారంభమైనా, యూరియా కోసం బస్తా బస్తా తిరిగే రోజులే మళ్లీ రైతులకు ఎదురవుతున్నాయి. ఎరువుల దుకాణాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఎదుట రైతులు బారులుతీరి నిలబడుతున్నారు. రైతుల అవసరాన్ని ఎరువుల దుకాణాల యజమానులు కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. కొందరైతే తమ షాపులో ఉన్న నాసిరకం విత్తనాలు, పెస్టిసైడ్స్ కొంటే తప్ప ఎరువు ఇవ్వలేమని తెగేసి చెప్తున్నారు. దీంతో రైతు ఎరువు కోసం వాటిని కూడా కొనాల్సిన దుస్థితి నెలకొన్నది. – అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

- వారసత్వ ఆస్తి మార్పిడికి అడ్డంగా లంచం ఆశిస్తున్న కొందరు రెవెన్యూ అధికారులు
- పారదర్శకతకు మంగళం పాడి, దరఖాస్తుదారులతో చర్చించేందుకు రంగంలోకి మధ్యవర్తులను దింపుతున్న వైనం
- రూ.కోట్ల విలువైన వారసత్వ ఆస్తి మార్పిడికి రూ.లక్షల్లో డిమాండ్.. టార్గెట్ రీచ్ అయితేనే దరఖాస్తులకు మోక్షం
- ముడుపులు సమర్పిస్తే వెంటనే నోటీసుల జనరేట్, లేదంటే తహసీల్దార్ లాగిన్ లోనే పెండింగ్ ఉంటున్న సక్సేషన్ దరఖాస్తులు
- నెలల తరబడి రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతూ నానా అవస్థలు పడుతున్న సామాన్య బాధితులు



# సక్సేషన్ వసూళ్ల పర్వం..!

### వారసత్వ హక్కుల పేరిట రెవెన్యూలో ‘రేటు’ వ్యవహారం

రేపటి సంచికలో పూర్తి వివరాలు 02

ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఎంత ముఖ్యమో పదే పదే చెప్పబడుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో అవినీతి ఏ విధంగా పాతుకుపోయిందో మరోసారి స్పష్టమైంది. తమ స్వప్రయోజనాలే లక్ష్యంగా కొందరు అధికారులు విధి నిర్వహణలో అక్రమార్జన కోసం కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. తమ అధికారిక హోదాను అడ్డుపెట్టుకొని కోట్ల విలువైన వారసత్వ ఆస్తుల మార్పిడి (సక్సేషన్) ప్రక్రియను పూర్తి చేయడానికి లక్షల్లో లంచాలు డిమాండ్ చేస్తున్నారని 'అక్షరదర్బార్' జరిపిన లోతైన పరిశీలనలో తేలింది. ధరణి పోర్టల్ స్థానంలో ఇటీవల 'భూభారతి' చట్టం వంటి నూతన సంస్కరణలు అమల్లోకి వచ్చినా, ఈ లంచగొండి అధికారుల వసూళ్ల పర్వానికి మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. ముఖ్యంగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు దొరికిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, కలెక్షన్ కోసం నమ్మకస్తులైన మధ్యవర్తులను రంగంలోకి దించుతూ, వారి ద్వారానే డిమాండ్ చేసిన డబ్బును గుంజుకుంటున్న తీరు విస్మయం కలిగిస్తోంది. మధ్యవర్తుల ద్వారా రెవెన్యూ అధికారులు డిమాండ్ చేసిన డబ్బు ఇవ్వటానికి దరఖాస్తుదారులు వెనకాడుతుండటంతో సక్సెషన్ కోసం నోటీసులు జారీ చేయని వైనంపై రేపటి సంచికలో పూర్తి వివరాలు.

– అక్షరదర్బార్, హనుమకొండ

## రూ.139 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం



- ప్రతి డివిజన్ కు రూ.50 లక్షల కేటాయింపు
- భద్రకాళి చెరువులో మ్యూజికల్ లైటింగ్ కు రూ.13.50 కోట్లు
- 12 మోరీల కూడలి అభివృద్ధికి రూ.2 కోట్లు
- గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం
- అధ్యక్షత వహించిన మేయర్ గుండు సుధారాణి
- పాల్గొన్న ఎమ్మెల్యేలు నాయిని, రేవూరి, నాగరాజు, ఎమ్మెల్సీ సారయ్య

04



# రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

## దుగ్గొండి సబ్ ఇన్ స్పెక్టర్ రావుల రణధీర్



అక్షర దర్బార్,దుగ్గొండి : ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను పాటించి తమ విలువైన పాణాలను కాపాడుకోవాలని దుగ్గొండి సబ్ ఇన్ స్పెక్టర్ రావుల రణధీర్ రెడ్డి తెలిపారు. సోమవారం గిర్నిబావి వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పత్రాలు లేని పలు వాహనాలను సీజ్ చేసి వాహన దారులకు జరిమానా విధించారు.ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేని వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండి ట్రాఫిక్ నియమాలను పాటించి ఇబ్బందులు తలెత్తకుండా తోటి ప్రయాణికులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రంజిత్, రామకృష్ణ, కొన్ని పూర్ణచందర్ , తదితరులు పాల్గొన్నారు

# చల్లా పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాదపడుతూ ప్రయివేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న పరకాల మండలం నాగారం గ్రామ వాస్తవ్యులు,పరకాల సొసైటీ చైర్మన్ గుండెబోయిన నాగయ్యను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. అదేవిధంగా పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు చేరుపెల్లి శంకర్ తల్లి శంకరమ్మ మరణించగా ఆమె పార్ధీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సక్సేషన్ వసూళ్ల పర్వం!

- వారసత్వ ఆస్తి మార్పిడికి లంచం ఆశిస్తున్న కొందరు రెవెన్యూ అధికారులు
- దరఖాస్తుదారులతో చర్చించేందుకు రంగంలోకి మధ్యవర్తులు
- రూ.కోట్ల విలువైన వారసత్వ ఆస్తి మార్పిడికి రూ.లక్షల డిమాండ్
- దరఖాస్తుదారులు ముందుకొచ్చి ముడుపులు సమర్పిస్తే వెంటనే నోటీసుల జనరేట్
- లేదంటే తహసిల్దార్ లాగిన్ లోనే పెండింగ్ ఉంటున్న సక్సేషన్ దరఖాస్తులు
- రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్న దరఖాస్తుదారులు
- ఓ మండల అధికారుల తీరుపై రేపటి 'అక్షరదర్బార్'లో పూర్తి వివరాలు

అక్షరదర్బార్, హనుమకొండ : రెవెన్యూ శాఖలోని అధికారులు కొందరు తమ స్వప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. విధి నిర్వహణలో అక్రమార్జన కోసం అనువైన మార్గాలను అన్వేషిస్తున్నారు. తమ అధికారాన్ని క్యాష్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా కలెక్షన్ కోసం నమ్మకస్తులైన మధ్యవర్తులను ముందు పెడుతున్నారు. మీడియేటర్ల ద్వారా డబ్బు డిమాండ్ చేసి చివరకు తమ టార్గెట్ రీచ్ అవుతున్నారు. చట్టాలు మారినా తమ విధానాలను మాత్రం యధావిధిగా అమల్లో పెడుతున్నారు. ధరణి పోర్టల్ స్థానంలో ఇటీవల భూభారతి చట్టం కొత్తగా అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. భూభారతి అమల్లోనూ సదరు అధికారులు దర్జాగా తమ వసూళ్ల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. ప్రధానంగా వారసత్వ ఆస్తి మార్పిడి (సక్సేషన్) విషయంలో సాధ్యమైనంతవరకు డబ్బు గుంజుతున్నారు. సక్సేషన్ కోసం తమను సంప్రదించిన దరఖాస్తుదారులతో చర్చించేందుకు మధ్యవర్తులను రంగంలోకి దింపుతున్నారు. వారసత్వ ఆస్తి మార్పిడి పనిచేసేందుకు తమ డిమాండ్ ను మధ్యవర్తుల ద్వారా తెలియజేస్తున్నారు. రూ.కోట్ల విలువైన వారసత్వ ఆస్తి మార్పిడిలోనైతే రూ.లక్షలు ఆశిస్తున్నారు. తమ డిమాండ్ ప్రకారం దరఖాస్తుదారులు తమకు ముడుపులు సమర్పించేందుకు ముందుకు వస్తే సక్సేషన్ ప్రాసెస్ ప్రారంభిస్తున్నారు. లేదంటే నోటీసులే జెనరేట్ చేయకుండా పెండింగ్ లో పెడుతున్నారు. దీంతో ఆయా మండలంలో తహసిల్దార్ లాగిన్ లోనే సక్సేషన్ దరఖాస్తులు ఉండిపోతున్నాయి. ఫలితంగా దరఖాస్తుదారులు సక్సేషన్ కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో ఈ పరిస్థితి తీవ్రంగా ఉంది. తాజాగా జీడబ్ల్యూఎంసీ పరిధిలోని ఓ మండలంలో ఇలాంటిదే ఒకటి వెలుగులోకి వచ్చింది. మధ్యవర్తుల ద్వారా రెవెన్యూ అధికారులు డిమాండ్ చేసిన డబ్బు ఇవ్వటానికి దరఖాస్తుదారులు వెనకాడుతుండటంతో సక్సెషన్ కోసం నోటీసులు జారీ చేయని వైనంపై రేపటి సంచికలో పూర్తి వివరాలు.

# సార్వత్రిక సమ్మెకు సీపీఐ ఎంఎల్ మద్దతు



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన కోసం ఈ నెల 9న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం గత 11 ఏళ్లుగా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని ఆయన ఆరోపించారు. “44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్‌లు రూపొందించడం కార్మికులపై ఘోర ద్రోహం,” అని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తూ, పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల వర్గపోషక విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. “రైతుల సంక్షేమం, కార్మికుల హక్కుల కోసం అన్ని వర్గాల ప్రజలు ఈ సమ్మెలో భాగస్వాములు కావాలి,” అని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 10 గంటల పనిదినాన్ని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.




## మొగుళ్లపల్లి తహసీల్దార్ బ్యాంక్ ఖాతాల వివరాలకు ఆర్టీఐ దరఖాస్తు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి తహసీల్దార్ కార్యాలయం బ్యాంక్ అకౌంట్ల లావాదేవీల వివరాలు ప్రకటించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అధ్యక్షుడు చెర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ సునీతకు ఆయన ఆర్టీఐ ఫార్మాట్‌లో దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ, “2022 జూలై నుండి 2025 జూలై వరకు తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించిన ఎస్‌బీఐ బ్యాంక్ అకౌంట్ల జమ, ఖర్చుల జిరాక్స్ కాపీలు, ఇసుక అక్రమ రవాణాకు విధించిన పెనాల్టీలు, తహసీల్దార్ టూర్ ప్యాకేజీ వివరాలు, కార్యాలయ నిర్వహణ ఖర్చుల పూర్తి వివరాలు ఇవ్వాలని కోరారు. గతంలో తహసీల్దార్‌గా పనిచేసిన సుమన్ కాలం నుండి ఇప్పటివరకు ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత అవసరమని ఆయన పేర్కొన్నారు. “ప్రజలకు నిధుల వినియోగం మీద పూర్తి సమాచారం తెలిసేలా చర్యలు తీసుకోవాలి,” అని స్పష్టం చేశారు.



# మడికొండ శ్రీనుకు పీహెచ్ డీ

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణానికి చెందిన డా. మడికొండ శ్రీను సోమవారం కాకతీయ యూనివర్సిటీలో జరిగిన 23 వ స్నాతకోత్సవంలో ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగంలో పి హెచ్ డి డ పట్టాను ప్రధానం చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్, కాకతీయ యూనివర్సిటీ ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ, వైస్ ఛాన్సెలర్ ప్రతాప్ రెడ్డి, ఎగ్జామ్ నేషన్ కంట్రోలర్ రామ్ చంద్రం, కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

# రైలు ఢీకొని 30 గొర్రెలు మృతి

అక్షరదర్బార్, నెక్కొండ : రైలు ఢీకొని 30 గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటన సోమవారం నెక్కొండ మండలంలోని పెద్ద కోర్పోలు 74 రైల్వే గేట్ వద్ద చోటు చేసుకుంది. రైల్వే గేటు సమీపంలో మేత మేస్తున్న గొర్రెలను కుక్కలు బెదిరించడంతో ఒక్కసారిగా గొర్రెలు పక్కనే ఉన్న పట్టాలపై పరిగెత్తడంతో అప్పుడే వస్తున్న ట్రైన్ ఢీకొట్టింది. ఈ ఘటనలో 30 గొర్రెల పైగా మృత్యువాత పడ్డాయి. దీంతో గొర్రెల కాపరి ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.



## ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల
# దందాను అరికట్టాలి
### : బహుజన స్టూడెంట్స్ యూనియన్

అక్షర దర్బార్, పరకాల: ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమాలను తుంగలో తొక్కుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని బహుజన స్టూడెంట్స్ యూనియన్ నాయకులు తీవ్రంగా విరుచుకుపడ్డారు. సోమవారం పరకాల పట్టణంలో యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద సురేష్ మాట్లాడుతూ, “పేద, మధ్యతరగతి తల్లిదండ్రులపై కార్పొరేట్ స్థాయిలో వసూలు చేసి విద్యను వ్యాపారం చేస్తున్నారు. స్కూల్ వాహనాలకు ఫిట్నెస్



లేకుండా, అధిక సంఖ్యలో పిల్లలను తరలించడం విపరీతమైన అవినీతి సంకేతం,” అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకొని, అన్ని ప్రైవేట్ స్కూళ్లపై పర్యవేక్షణ పెంచాలని కోరారు. కార్యక్రమంలో వీసీకే యువజన నాయకుడు అంబాలా అనిల్, మడికొండ వరుణ్, భరత్, అభి, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి
# కృషి చేయాలి : ఎస్పీ ఖరే

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ, “ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసులు కృషి చేయాలి,” అని అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దివాస్ కార్యక్రమంలో 18 మంది బాధితుల వినతులను స్వయంగా పరిశీలించారు. సమస్యలపై సంబంధిత అధికారులను తక్షణమే విచారణ చేపట్టాలని ఆదేశించారు. “కేసుల పరిష్కారంలో జాప్యం జరగకుండా త్వరితగతిన న్యాయం చేకూర్చాలి. ప్రజలు



ఎటువంటి పైరవీలు లేకుండా ధైర్యంగా పోలీసు సేవలు వినియోగించుకోవాలి,” అని ఎస్పీ పేర్కొన్నారు.



# సారూ.. మాగోడు వినండి

- భూ పట్టాల కోసం నారాయణపురం రైతుల ఉద్యమం
- ఏడురోజులుగా రీలే నిరాహార దీక్షలు
- ఎంజాయ్మెంట్ సర్వేను ప్రకటించని అధికారులు
- 90ఎకరాల మేర అటవి భూమిగా రికార్డు
- ఏడేండ్లుగా అధికారుల చుట్టూ రైతుల ప్రదక్షిణలు
- నేడు కేసముద్రం మండలానికి మంత్రులు రాక..

అక్షర దర్బార్, కేసముద్రం: మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో భూముల కోసం రైతులు ఏడేళ్లుగా చుట్టూ తిరుగుతున్నా ఇప్పటివరకు న్యాయం దక్కలేదు. 400 ఎకరాల భూములకు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ వారం రోజులుగా రైతులు రీలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. టీఎం 33 కింద 145 దరఖాస్తులు 2022 నుంచే పెండింగ్‌లో




ఉన్నట్టు రైతులు తెలిపారు.

### బహిర్గతం కాని సర్వే వివరాలు

ఫిబ్రవరి–మార్చి నెలల్లో అధికారులు ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టినప్పటికీ ఇప్పటివరకు సర్వే వివరాలను బహిర్గతం చేయలేదు. దీనితో పాటు, సర్వేలో ఉండని కొందరికి 80 ఎకరాల భూములపై పట్టాలు మంజూరు చేయగా, అసలు సాగు చేస్తున్న రైతుల భూములను 90 ఎకరాల మేర అటవీ భూములుగా రికార్డు చేశారు. ఈ కారణంగా గత ఏడు సంవత్సరాలుగా రైతులు తమ భూములకు హక్కులు రాక తల్లడిల్లుతున్నారు. పాట్లు పడి పండించిన పంటలకు రైతు బంధు, రైతు భీమా, ఇతర పథకాల లబ్ధి దక్కక గుండె బాధతో ఉన్నారు. మళ్లీ మళ్లీ ధర్నాలు, వినతులు, రాస్తారోకాలు చేసినా అధికారులు పట్టించుకోకపోవడం రైతులను నిరాశకు గురి చేసింది. గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన జీవో నంబర్ 94 అయినా అమలు కాకుండా రైతులకు న్యాయం జరగలేదని వారు వాపోతున్నారు.

### నేడు మంత్రుల పర్యటన

నేడు కేసముద్రం మండల కేంద్రానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి పర్యటించనున్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలకు వస్తున్న మంత్రులకు తమ సమస్యలను వినిపించాలంటూ రైతులు వేడుకుంటున్నారు. ఎంజాయ్మెంట్ సర్వే నివేదికను తక్షణం బయట పెట్టాలని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి తగిన విధంగా భూహక్కులు కల్పించాలని కోరుతున్నారు.తమ భూములను తిరిగి పొందే వరకు ఉద్యమాన్ని విరమించబోమని స్పష్టం చేస్తూ న్యాయబద్ధమైన తమ గోడును రాష్ట్ర మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్ళాలని నారాయణపురం రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. గత ఏడేళ్లుగా భూసమస్యల కారణంగా రైతు బంధు, రైతు భీమా, మద్దతు ధర వంటి పథకాల బెనిఫిట్లు దక్కక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈ సమస్యలపై వెంటనే తగిన పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.



## దళితుల హక్కులను
# కాపాడుదాం..
### ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు మేకల నరేష్

అక్షర దర్బార్, పరకాల : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని నడికూడ మండలం కౌకొండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు మేకల నరేష్ మాట్లాడుతూ దళితుల హక్కులను కాపాడేందుకు ఎమ్మార్పీఎస్ ఎన్నో పోరాటాలు చేసిందని చెప్పారు.




## నూనె నరేందర్ కు బెస్ట్ సర్వీస్ సొసైటీ
# ఇంటర్నేషనల్ అవార్డు

అక్షర దర్బార్, చిట్యాల: చిట్యాల మండలం జూకలు గ్రామానికి చెందిన లక్ష్మీ విద్యానికేతన్ కరస్పాండెంట్, ప్రముఖ విద్యావేత్త నూనె నరేందర్‌కు బెస్ట్ సర్వీస్ సొసైటీ ఇంటర్నేషనల్ అవార్డు లభించింది. ఈ అవార్డు కోసం ఆయనను ఎంపిక చేసినట్టు అవార్డు ఎంపిక కమిటీ జిల్లా అధ్యక్షుడు తాటికంటి ఐలయ్య వెల్లడించారు. సోమవారం చిట్యాల మండల కేంద్రంలో నూనె నరేందర్ మాట్లాడుతూ.. తన తండ్రి నూనె రాజయ్య ఆశయాలను కొనసాగిస్తూ నిరుపేదలకు నాణ్యమైన విద్య అందించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యా సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ చైర్మన్ నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు సాంక్షన్ లెటర్ అందుకున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 5న సౌత్ ఇండియా నేషనల్ కాన్ఫరెన్స్ లో సర్వేపల్లి జయంతిని పురస్కరించుకుని తిరుపతిలో నిర్వహించే సభలో అవార్డు అందుకోనున్నట్లు నూనె నరేందర్ తెలిపారు.

# శ్రీవాణి మృతి ప్రభుత్వ హత్యే
### డా.ఆర్.ఎస్.ప్రవీణ్, చల్లా ధర్మారెడ్డి


అక్షర దర్బార్, పరకాల: పరకాల మండలం మల్లక్కపేటలోని సామాజిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న ఏకు శ్రీవాణి మృతి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే జరిగిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. సోమవారం స్వేరోస్ ఆధ్వర్యంలో పరకాల స్వర్ణ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సంతాప సభలో వారు పాల్గొన్నారు. శ్రీవాణి నివాసానికి ర్యాలీగా వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.“ఇది ప్రభుత్వ హత్యే. విద్యార్థుల సంక్షేమంపై



ప్రభుత్వం నిస్సహాయత చూపుతోంది,” అని ప్రవీణ్ కుమార్ విమర్శించారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్వేరోస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు
# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

అక్షర దర్బార్, చిట్యాల: బీజేపీ చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ 124వ జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడని, ఆర్టికల్ 370 రద్దు కోసం ఆయన పోరాటం చేసినట్లు గుర్తుచేశారు. “ఆయన జీవితం ప్రతి పౌరుడికి ఆదర్శం,” అని వెంకటేష్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మైదం శ్రీకాంత్, గుండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

## మాజీ ఎంపీపీ రవీందర్ రావుకు
# పితృవియోగం
### నివాళులర్పించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, అక్షర దర్బార్: ఖానాపురం మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు తండ్రి తక్కళ్లపెల్లి ఆగారావు సోమవారం తెల్లవారుజామున ఖానాపూర్ మండలం అశోక్ నగర్‌లో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న వెంటనే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అశోక్ నగర్ చేరుకుని ఆగారావు భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రవీందర్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ తెలంగాణ కార్యదర్శికి ఘన స్వాగతం



అక్షర దర్బార్, చెన్నారావుపేట: అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన లింగాపురం గ్రామానికి చెందిన గోవిందు నాగరాజుకు చెన్నారావుపేట మండల వాసులు సోమవారం ఘన స్వాగతం అందించారు. తొలిసారి తన స్వగ్రామానికి వచ్చిన సందర్భంలో గ్రామస్థులు ఆయనను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో లింగాపురం మాజీ సర్పంచులు తప్పేట రమేష్, మందాటి కుమారస్వామి, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, మాడిశెట్టి మొగిలి, ముత్యాల శ్రీనివాస్, పల్లాటి రమేష్, గోపతి కొమురయ్య, తాళ్లపెల్లి స్వామి, పసునూటి పర్శరాములు, ఒరంగంటి కుమారస్వామి, రెడ్డబోయిన చంద్రమౌళి, నమిండ్ల రాజు, బాబు, ఎండీ హోసేన్, నామోజు విద్యాసాగర్, తప్పేట అఖిల్, కార్తీక్ తదితరులు పాల్గొని గోవిందు నాగరాజుకు అభినందనలు తెలిపారు.

# 9న దేశవ్యాప్త సమ్మె

## –లంకదాసరి అశోక్




అక్షర దర్బార్, పరకాల: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసనగా జూలై 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో భాగస్వామ్యం కావాలని ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లంకదాసరి అశోక్ పిలుపునిచ్చారు. పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ గుజ్జుల ప్రశాంత్, ఎస్‌డబ్ల్యూసీ బియ్యం గోదాం జనరల్ మేనేజర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లంకదాసరి అశోక్ మాట్లాడుతూ, “దశాబ్దాల పోరాటాల్లో సాధించిన కార్మిక హక్కులను కేంద్రం పెట్టుబడిదారులకే అనుకూలంగా మారుస్తూ, కార్మికులను కట్టుబాట్లలో పడేస్తోంది. కార్మికులు ఐక్యంగా పోరాడి ఈ విధానాలను తిప్పికొట్టాలి,” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు నాగెల్లి శంకర్, కోడపాక ఐలయ్య, కోగిల శంకరయ్య, కోడపాక చిరంజీవి, శ్రీపతి రాజయ్య, రేణిగుంట్ల రాజయ్య, కోట యాదగిరి, బండారి రాజు, దుడ్డే పోశాయ్య పాల్గొన్నారు.







ఎజెండాను చదివి వినిపిస్తున్న మేయర్ సుధారాణి, పాల్గొన్న ప్రజాప్రతినిధులు

- ప్రతి డివిజన్ కు రూ.50 లక్షల కేటాయింపు
- భద్రకాళి చెరువులో మ్యూజికల్ లైటింగ్ కు రూ.13.50 కోట్లు
- 12 మోరీల కూడలి అభివృద్ధికి రూ.2 కోట్లు
- గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం
- అధ్యక్షత వహించిన మేయర్ గుండు సుధారాణి
- పాల్గొన్న ఎమ్మెల్యేలు నాయిని, రేవూరి, నాగరాజు, ఎమ్మెల్సీ సారయ్య

# రూ.139 కోట్లు

## అభివృద్ధి పనులకు బల్దియా ఆమోదం

అక్షరదర్బార్, వరంగల్: మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. 23 ఎజెండా అంశాల రూ.139.29 కోట్ల అభివృద్ధి పనులకు ఈ సమావేశం ఆమోదం తెలిపింది. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ మహా నగర సమగ్రాభివృద్ధి కోసం కనివిని ఎరుగని రీతిలో నిధుల మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఈరోజు కౌన్సిల్ సమావేశం పెద్దఎత్తున రూ.139.29 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. అందులో ముఖ్యమైనవి సాధారణ నిధులు (జనరల్ ఫండ్స్) ద్వారా రూ.62.15 కోట్లతో అంచనాలు రూపొందించి, డివిజన్ కు రూ.50 లక్షల చొప్పున రూ.33 కోట్లు, ఇతర పనులకు రూ.24.05 కోట్లు, హంటర్ రోడ్డు 12 మోరీల కూడలి అభివృద్ధికి రూ.2 కోట్లు, వీధి దీపాలకు రూ.2 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ.18.18 కోట్లు ఖర్చు చేయనున్నామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్టాంపు డ్యూటీ నిధుల ద్వారా కొత్తగా అభివృద్ధి పనులు ప్రతిపాదించడం జరిగిందని, రూ.41.56 కోట్లు డివిజన్లకు, భద్రకాళి చెరువులో మ్యూజికల్ లైటింగ్ కు రూ.13.50 కోట్లు, అమృత్ 2.0 పథకం ద్వారా రూ.14 కోట్ల ఎస్సీఎం నిధుల్లో రూ.6 కోట్లతో ఆస్తిపన్ను అసెస్మెంట్లపై సర్వే, రూ.4 కోట్లతో స్మార్ట్ నీటి సరఫరా యంత్రాలు, రూ.4 కోట్లతో నిల్వ వ్యర్థాల శుద్ధీకరణకు కేటాయించడం జరిగిందని తెలిపారు.

ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత రెండో పెద్ద నగరమైన గ్రేటర్ వరంగల్ లో మంచినీటి సమస్య అధిగమించుటకు ప్రత్యేకంగా వాటర్ బోర్డు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపాలని కోరారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రజా ప్రభుత్వంలో అన్ని డివిజన్లకు నిధులు విరివిగా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఖాజీపేట ప్రాంతంలో మోటర్ పనిచేయక పోవడం వల్ల మంచినీటి సరఫరాలో సమస్య ఏర్పడుతున్న దృష్ట్యా శాశ్వత పరిష్కారం చేయాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ మున్సిపల్ ఆక్ట్ 2019 ప్రకారం విలీన గ్రామాల్లో, దారిద్ర్య రేఖకు దిగువనున్న, అల్ప సంఖ్యాక వర్గాల వారు నివసించే ప్రాంతాల అభివృద్ధి కి కార్పొరేషన్ బడ్జెట్లో 1/3 నిధులను కేటాయించాలన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ విలీన గ్రామాలకు అధిక నిధులు కేటాయించి, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా అభివృద్ధికి పాటుపడుదామన్నారు. సమావేశంలో బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డిప్యూటీ మేయర్ రిజ్వాన మసూద్ షమీం, కార్పొరేటర్లతో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఎస్పీడీసీఎల్, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు బీమా నగదు అందజేత

అక్షర దర్బార్, దుగ్గొండి: దుగ్గొండి మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర పురుషుల పొదుపు సంఘానికి చెందిన ఉత్తరేణి నరేష్, అంకేశ్వరపు చంద్రమౌళి పలు కారణాలతో మృతిచెందగా వారి కుటుంబాలకు సోమవారం బీమా సాయం నగదు అందజేశారు. సంఘ అధ్యక్షుడు కండికొండ రవీందర్ అధ్యక్షతన, సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ చేతుల మీదుగా సాముహిక, అభయనిధి పథకాల కింద ఒక్కొక్క కుటుంబానికి రూ.80 వేల చొప్పున మొత్తం రూ.1.60లక్షల నగదును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు తుత్తురు రవీందర్, పాలకవర్గ సభ్యులు బుట్టి రాజు, భూతం లింగమూర్తి, పిండి రఘు, లాసాని రాజు, సోలంకి శ్రీనివాస్, ఇమ్మడి పవన్ కళ్యాణ్, బూస రమేష్, కాటబత్తిని ప్రకాష్, తొగరు సాంబయ్య, సంఘ గనుకులు నల్లబెల్లి సుమన్, మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# డాక్టర్ మహమ్మద్ రఫీకి పీహెచ్ డీ పట్టా

అక్షర దర్బార్, చిట్యాల : కాకతీయ విశ్వవిద్యాలయం నిర్వహించిన 23వ స్నాతకోత్సవంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూకల్‌లో తెలుగు ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న డాక్టర్ మహమ్మద్ రఫీకి పిహెచ్డి పట్టాను ప్రధానం చేశారు. రఫీ "తెలంగాణలో ఉర్సు జాతరలు – ఒక అధ్యయనం" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసారు, 23 వ స్నాతకోత్సవం లో భాగంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారి చేతుల మీదుగా పి.హెచ్.డి పట్టా అందుకున్నారు. కార్యక్రమానికి శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత, హైదరాబాద్ ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.హెచ్ఎం గిరగాని కృష్ణ , ఉపాధ్యాయ బృందం డాక్టర్ మహమ్మద్ రఫీని అభినందించారు.

# 58,985 మందికి ఐసెట్ అర్హత




అక్షరదర్బార్, హైదరాబాద్: జూన్ 8, 9 తేదీల్లో జరిగిన తెలంగాణ ఐసెట్–2025 ఫలితాలు విడుదలయ్యాయి. ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాల కోసం 71,746 మంది దరఖాస్తు చేయగా 64,938 మంది హాజరయ్యారు. వీరిలో 58,985 మంది (90.83%) అర్హత సాధించారు. అర్హులలో 30,989 మంది అమ్మాయిలు, 27,998 మంది అబ్బాయిలు ఉన్నారు. విద్యార్థులు హాల్‌టికెట్ నంబర్ ద్వారా మార్కులు, ర్యాంక్ తెలుసుకోవచ్చు.

# కుడా చైర్మన్ ను కలిసిన వైస్ చైర్మన్

అక్షరదర్బార్, హనుమకొండ: కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డిని కుడా వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం కుడా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. బల్దియా కమిషనర్ గా పనిచేస్తున్న చాహత్ బాజ్ పాయ్ ను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కుడా వైస్ చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.



# గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?

- యువజన సేవలతో నేనేం చేయాలి?
- మంత్రి శ్రీహరి అసంతృప్తి
- కరీంనగర్‌లో జరిగిన ఓ సభలో వెల్లడి

అక్షరదర్బార్, కరీంనగర్: తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి వ్యక్తం చేశారు. పదేళ్లుగా పనిచేయని శాఖలను తనకు కేటాయించారని మండిపడ్డారు.''ఇది అదృష్టమో దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సేవలతో నేనేం చేయాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?'' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్, కబడ్డీ, హ్యాండ్‌బాల్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతర్గత క్రీడా పోటీలు నిర్వహించి యువతలో క్రీడా ప్రతిభను వెలికితీస్తామన్నారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో కొత్త క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తామని మంత్రి తెలిపారు.







## ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవానికి హాజరు

అక్షరదర్బార్, హనుమకొండ: విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలో జరిగిన 23వ స్నాతకోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. పక్కా ప్రణాళికలు వేసుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. గవర్నర్ అనంతరం ఆర్ట్స్ ఫ్యాకల్టీలో 60 గోల్డ్ మెడల్స్, 56 పీహెచ్‌డీలు, సైన్స్ ఫ్యాకల్టీలో 161 గోల్డ్ మెడల్స్, 96 పీహెడీలు, ఫార్మసీ ఫ్యాకల్టీలో 48 గోల్డ్ మెడల్స్, 21 పీహెచ్‌డీలు, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీలో 66 గోల్డ్ మెడల్స్, 49 పీహెడీలు, సోషల్ సైన్సెస్ ఫ్యాకల్టీలో 88 గోల్డ్ మెడల్స్, 133 పీహెచ్‌డీలు, ఎడ్యుకేషన్ ఫాకల్టీలో 25 గోల్డ్ మెడల్స్, 18 పీహెచ్‌డీలు, లా ఫాకల్టీలో 72 గోల్డ్ మెడల్స్, 4 పీహెచ్‌డీలు, ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫ్యాకల్టీలో 44 గోల్డ్ మెడల్స్, 10 పీహెచ్‌డీలు, ఇలా మొత్తం 564 గోల్డ్ మెడల్స్, 387 పీహెచ్‌డీలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత, ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరిష్, సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు.

# యూరియా.. లేదయ్యా!

- రైతులకు సరిపడా ఎరువులను సరఫరా చేయని సర్కార్
- పంపిణీపై చేతులెత్తేసిన వ్యవసాయశాఖ
- క్యూలైన్లలో మళ్లీ చెప్పులు.. ఆధార్ కార్డులు
- కొన్నిచోట్ల వందల మీటర్ల మేర బారులు తీరుతున్న రైతులు
- అదను దాటుతుండటంతో రంది పడుతున్న రైతాంగం

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : వరంగల్ జిల్లా పర్వతగిరికి చెందిన నర్సయ్య గత మూడు రోజులు నుంచి యూరియా కోసం మూడు గ్రామాల్లో తిరిగినా, ఒక్క బస్తా దొరకలేదని వాపోయాడు. "ఎరువులు లేకుండా పంట నాటితే ఏమౌతుందో మా కుటుంబమే అడుగుతోంది. నా నోట్లో మాటే ఉండడం లేదు" అని నిట్టూరుస్తూ చెప్పాడు. 'ఎప్పుడైనా రైతుకు అవసరమైన వాటి కోసం ప్రభుత్వం ముందుండాలి. కానీ ఇప్పుడు బస్తా అడిగితే బెదిరింపు వస్తోంది" అని హనుమకొండ జిల్లాకు చెందిన రైతు ఉప్పలయ్య వాపోయాడు. వానకాలం సాగు ప్రారంభమైనా, యూరియా కోసం బస్తా బస్తా తిరిగే రోజులే మళ్లీ రైతులకు ఎదురవుతున్నాయి. ఎరువుల దుకాణాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఎదుట రైతులు బారులుతీరి నిలబడుతున్నారు. రైతుల అవసరాన్ని ఎరువుల దుకాణాల యజమానులు కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. కొందరైతే తమ షాపులో ఉన్న నాసిరకం విత్తనాలు, పెస్టిసైడ్స్ కొంటే తప్ప ఎరువు ఇవ్వలేమని తెగేసి చెప్తున్నారు. దీంతో రైతు ఎరువు కోసం వాటిని కూడా కొనాల్సిన దుస్థితి నెలకొన్నది.

### వానకాలం సాగు ప్రారంభమైనా..

వానకాలం సాగు ప్రారంభమైనా, యూరియా కోసం బస్తా బస్తా తిరిగే రోజులే మళ్లీ రైతులకు ఎదురవుతున్నాయి. ఎరువుల దుకాణాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఎదుట రైతులు బారులుతీరి నిలబడుతున్నారు. క్యూలైన్లలో చెప్పులు వదిలి, ఆధార్ కార్డులు పెట్టి స్థానం రిజర్వు చేసుకుంటూ వేచి చూస్తున్నారు.



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు

కానీ ఎరువుల నిల్వలే లేకపోవడంతో నిరుత్సాహం వెంటాడుతోంది. మంచిర్యాల, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో ఈ దృశ్యాలు సహజంగా మారాయి. ఇంతలో కొందరు రైతుల మధ్య తోపులాటలు, గొడవలు చోటు చేసుకోవడం బాధాకరం. కొన్నిచోట్ల రైతులు ఆధార్ కార్డులు లైన్లో పెట్టి యూరియాకు చోటు దక్కించుకుంటున్నారు. మంచిర్యాల జిల్లా నెన్నెలలో రైతులు ఒకరినొకరు కొట్టుకునే స్థితికి వెళ్లింది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఆందోళనలు, రోడ్డుపై నిరసనలు జరుగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో రైతులు ఒక బస్తా కూడా దొరకక తిరుగుతున్నారు.

### - ప్రణాళికలు లేకపోవడం వల్లనే..

రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వ్యవస్థాపిత లోపాలను గమనించకుండా, అధికారులు తప్పులు చేస్తే చర్యలు తీసుకుంటామంటూ బెదిరింపులకు దిగుతోంది. రోజుకు ఐదు టన్నులకంటే ఎక్కువ యూరియా అమ్మిన పీఏసీఎస్ కార్యదర్శులకు జైలు శిక్షలు ఉంటాయని హెచ్చరికలు చేస్తూ ఆడియోలు సర్క్యులేట్ అవుతున్నాయి. ఒక్క రైతుకి ఒక నెలలో ఒకసారి మాత్రమే, అది కూడా నాలుగు బస్తాలకు మించి ఇవ్వొద్దని ఆ ఆడియోల్లో స్పష్టంగా పేర్కొనడం రైతులకు మరింత గందరగోళాన్ని తెచ్చిపెట్టింది. రైతులు ఆవేశంలో ఉన్నా, అధికారుల వైఖరిలో మార్పు కనిపించడంలేదు. స్థానిక వ్యవసాయ అధికారులంతా "స్టాక్ లేదు" అనే పదాన్ని తీరుబాటు పదంలా వాడుతున్నారు. ఇదే సమయంలో, గత ప్రభుత్వంలో 5 లక్షల టన్నుల వరకు నిల్వగా ఉన్న బఫర్ స్టాక్ను ఈ ప్రభుత్వం మూడు లక్షలకు తగ్గించిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే కేంద్రం నుండి కోటా తెచ్చుకునే వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ స్థాయి అధికారుల నిర్లక్ష్యం కూడా రైతులకు తలనొప్పిగా మారింది.

### - తీవ్రమైన కొరత..

రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రమైంది. రైతులు పీఏసీఎస్ కేంద్రాల ఎదుట తివాచీలా బారులు తీరుతున్నారు. కొన్ని చోట్ల హింసాత్మక ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. ఏప్రిల్-జూలై మధ్య 16.52 లక్షల టన్నుల అవసరం ఉండగా, ఇప్పటి వరకు కేవలం 7.8 లక్షల టన్నులే సరఫరా అయ్యాయి. అంటే సుమారు 8.7 లక్షల టన్నుల ఎరువుల కొరత ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఎరువుల కొరతను ఎదుర్కొంటూ రైతన్న మళ్లీ పాత బాధలు తలపెట్టుకుంటున్నాడు. మునుపటి సీఎం కేసీఆర్ పాలనలో ముందుగానే ఎరువుల కొనుగోలు, నిల్వలు ఉండేవని, ఇప్పుడేమీ కనిపించడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "రైతు పండినా, పొలంలో పనులు చేసినా, నాటే విత్తనాన్ని పెట్టినా అంతా యూరియాపైనే ఆధారపడి ఉంటుంది. అలాంటి మూల ఆధారమైన ఎరువులే లేని పరిస్థితిలో పంటలు ఎలా పెరుగుతాయో అనే సందేహం తెలంగాణ పొలాల్లో ప్రతిధ్వనిస్తోంది. పాలకులు కేంద్రంపై నెపం నెడుతూ చేతులెత్తేసే రైతుకు మరో దారి కనిపించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా ముందస్తు ఏర్పాట్లు చేయడంలో విఫలమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బీఆర్ఎస్ హయాంలో ఊహించిన అవసరాలకు ముందుగానే కొనుగోళ్లు, నిల్వలు ఉండేవి. కేంద్రానికి వెళ్లి ఎరువుల కోటా సాధించడంలో జాప్యం రిగిందని విమర్శలు వినిపిస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఒకసారి కూడా సమీక్ష జరపలేదని విమర్శలు ఉన్నాయి.వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల కేవలం లేఖలు, ప్రకటనలకే పరిమితమయ్యారని కొందరంటున్నారు.

## కాళేశ్వరంపై తుదినివేదిక సిద్ధం

- మొత్తం 115 మంది వాంగ్మూలాలు
- త్వరలో ప్రభుత్వానికి సమర్పణ

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: కాళేశ్వరం ప్రాజెక్టులో తలెత్తిన కుంగుబాటు, నిర్మాణ లోపాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదిక దాదాపుగా పూర్తయింది. విచారణలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 115 మందిని కమిటీ ప్రశ్నించి వాంగ్మూలాలను నమోదు చేసింది. అలాగే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై రాష్ట్ర ప్రభుత్వం అందించిన తాజా వివరాలను పరిశీలించి తుది నివేదికలో చేర్చింది. అన్ని అంశాలను సమీకరించి ఈ నెలాఖరులోగా నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు సమాచారం.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915